





RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 281 ఆదివారం 17 నవంబర్ 2024 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 279 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 16 SATURDAY NOVEMBER 2024 PAGES : 8 Rs :2-00


## మరాఠా గడ్డ నుంచి పవన్ మాస్ వార్నింగ్..!



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మహా యుతి కూటమి అభ్యర్దును గెలిపించాలని పిలుపునిచ్చారు. బాలాసాహెబ్ ఠాక్రే..దేశాన్ని రక్షించేందుకు ప్రతీ క్షణం తపించారని చెప్పుకొచ్చారు. శివసేన - జనసేన సనాతన హిందూ ధర్మం కోసం పోరాటం చేస్తున్నాయని వివరించారు. హైదరాబాద్ నుంచి ఇక్కడకు వచ్చి హెచ్చరికలు చేస్తున్నారని..వారికి భయపడేది లేదని పరోక్షంగా పవన్ ఓవైసీని హెచ్చరించారు.

**బీజేపీ కూటమిని గెలిపించండి** : జనసేనాని పవన్ కల్యాణ్ మహారాష్ట్రలోని డేగ్లూర్ బహిరంగ సభలో ప్రసంగించారు. మహాయుతి అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు. మహారాష్ట్ర సంస్కృతి, మరాఠి భాషను రక్షించుకోవాలంటే మహాయుతి కూటమి గెలపు అవసరమని చెప్పుకొచ్చారు. బాలా సాహెబ్ ఠాక్రే అయోధ్యలో రామాలయం గురించి పోరాటం చేసారని.. ప్రధాని మోదీ అయోధ్యలో రామాలయం సాకారం చేసారని గుర్తు చేసారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తరువాత జమ్ము కాశ్మీర్ లో శాంతి కనిపిస్తుందన్నారు. బీజేపీ హయాంలోనే మహారాష్ట్రకు భవిష్యత్ ఉందని చెప్పారు.

**సనాతన ధర్మం కోసం** : పవన్ తన ప్రచారంలో హిందీ, మరాఠీ భాషల్లో ప్రసంగించారు. మహాయుతి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. శివసేన - జనసేన అన్యాయం పై పోరాటం చేస్తాయన్నారు. ధర్మం కోసం రెండు పార్టీల సనాతన ధర్మాన్ని రక్షించటానికే ఉన్నాయన్నారు.

3వ పేజీలో

## మహారాష్ట్ర ఎన్నికలు.. రాహుల్ గాంధీ బ్యాగ్‌లు తనిఖీ చేసిన ఈసీ



ముంబయి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ.. ప్రచారంలో పాల్గొనే నేతల బ్యాగులు, హెలికాప్టర్లలో తనిఖీల పరంపర కొనసాగుతోంది.తాజాగా అమరావతిలో ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బ్యాగులను ఎన్నికల అధికా రులు తనిఖీ చేశారు. శనివారం మధ్యా హ్నం అమరావతిలో ఆయన హెలికాప్టర్ ల్యాండ్ అవ్వగానే అధికారులు చెక్ చేశారు. ఆయన వెంట తెచ్చుకున్న బ్యాగులతో పాటు హెలికాప్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ సమయంలో రాహుల్ తన పార్టీ నేతలతో మాట్లాడుకుంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.మహారాష్ట్రలో ఈ 'ఎన్నికల తనిఖీలు' తాజాగా రాజకీయ దుమారానికి దారి తీసిన సంగతి తెలిసిందే. ఇటీవల మహారాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి ఉద్ధవ్ ఠాక్రే బ్యాగు లను ఎన్ని కల అధికా రులు పలు మా ర్లు తనిఖీ చేయ డం చర్చనీ యాం శమైంది. విపక్ష నేతల ను లక్ష్యంగా చేసుకు న్నారంటూ ఎన్నికల అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత పలువురు ప్రతిపక్ష నేతలు కూడా ఇదే విధమైన అసహనాన్ని వ్యక్తం చేశారు. అయితే, ఎన్నికల వేళ ఇది సాధారణ ప్రక్రియే అంటూ ఈసీ స్పష్టతనిచ్చింది. అంతేకాదు.. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, డిప్యూటీ సీఎం అజిత్ పవార్, దేవేంద్ర ఫడణవీస్, కేంద్రమంత్రి అమిత్ షా తదితర ఎన్డీయే నేతల బ్యాగుల నూ అధికారులు తనిఖీ చేశారు. తన హెలికాప్టర్‌ను ఈసీ బృందం పరిశీలిస్తున్న దృశ్యాలను స్వయ ంగా అమిత్ షా తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పక్షపాత రహిత, ఆరోగ్యకరమైన ఎన్నికల వ్యవస్థను భాజపా విశ్వసిస్తోందని రాసుకొచ్చారు. కాగా.. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ రాహుల్ గాంధీ హెలికాప్టర్‌ను ఈసీ అధికా రులు తనిఖీ చేసిన సంగతి తెలిసిందే.288 శాసనసభ నియోజకవర్గాలున్న మహా రాష్ట్రలో నవంబరు 20న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నవం బరు 23న ఫలితాలను వెల్లడించనున్నారు.



## కాంట్రాక్టర్లను జగన్ చాలా రకాలుగా ఇబ్బంది పెట్టారు: విష్ణుకుమార్ రాజు

అమరావతి: కేంద్ర ప్రభుత్వం గతంలో 7 లక్షల ఇళ్లు కేటాయించిందని భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. 5 లక్షల ఇళ్లకు పాలనా ఆమోదం కూడా ఇచ్చారని చెప్పారు.జగన్ దుర్మార్గంగా 2.3 లక్షల టిడ్కో ఇళ్లను వద్దని రద్దు చేశారని తెలిపారు. టిడ్కో ఇళ్లపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో స్వల్పకాలిక చర్చ సందర్భగా విష్ణుకుమార్ రాజు మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం రాగానే కాంట్రాక్టర్లకు బిల్లులు నిలిపివేశారని చెప్పారు. కాంట్రాక్టర్‌గా తనకు రావాల్సిన బకాయే రూ.87 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. తన లాంటి వ్యక్తి పదిసార్లు ఆత్మహత్య చేసుకో వాలని.. గుండె ధైర్యం ఎక్కువ కాబట్టే ఆ పని చేయలేదని చెప్పారు. కాంట్రాక్టర్లను జగన్ చాలా రకాలుగా ఇబ్బంది పెట్టారని విమర్శించారు. బిల్లులు చెల్లించకపోయినా గుత్తేదారులు పని చేశారని వివరించారు.వైకాపా హయాంలో నిర్మాణాలు గాలికొదిలేసి పేదలను ఇబ్బంది పెట్టారని తెదేపా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శిం చారు. పేదవాళ్లు కట్టిన డిపాజిట్లు తిరిగి ఇవ్వలేదని చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు లేవు.. డిపాజిట్లు తిరిగి రాలేదని దుయ్యబట్టారు.

## జీరో అవర్.. డ్రైవర్ లేని కారులా తయారైందని వ్యాఖ్య.. రిప్లై ఇచ్చిన మంత్రి అచ్చెన్న



అమరావతి : ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడివేడిగా సాగుతు న్నాయి. ప్రతిపక్షం అంటూ లేకపోయి నప్పటికీ అధికార తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సభ్యులే ఆ పాత్రను పోషిస్తోన్నారు.కూటమి ప్రభుత్వం లోని లోపాలు, నియోజకవర్గాల స్థాయిలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోన్నారు.ఈ క్రమంలో ఇప్పటికే కోస్తా జిల్లాలకు చెందిన సీనియర్ సభ్యుడు జ్యోతుల

3వ పేజీలో

## ఆమె అగ్గిపుల్ల వెలిగించడం వల్లే ప్రమాదమా? ఝాన్సీ ఆసుపత్రి ఘటనలో కీలక విషయాలు



3వ పేజీలో




## ట్రంప్ ఎన్నిక..అమెరికాకు మంచిదే: జై శంకర్

దిల్లీ: అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పాలనలో అమెరికా మరింత అభివృద్ధి చెందుతుందని కేంద్ర విదేశాంగమంత్రి జై శంకర్ పేర్కొన్నారు.ఆయన ఎన్నికతో యూఎస్ ఆర్థిక, తయారీ రంగాల్లో మరిన్ని ప్రయోజాలు పొందుతుందని తెలిపారు. ప్రపంచీకరణ అంశంపై ఓటర్లలో ఉన్న అసంతృప్తి అమెరికా ఎన్నికల్లో కనిపిం చిందన్నారు. హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో జైశంకర్ పాల్గొని ప్రసంగిం చారు.ప్రపంచీకరణ వల్ల చైనా ఇతర దేశాల కంటే అధికంగా లబ్ధి పొందు తుందని ఆయన అన్నారు. క్లింటన్ పరిపా లనలో మొదట దీనిని అవలం ఒభించారని పేర్కొన్నారు. అప్పట్లో దీనివల్ల యూఎస్, భారత్ సహా ఇతర దేశాల్లో అనిశ్చితి నెలకొందని వెల్లడించారు. అమెరికా ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశమయినప్పటికీ.. దానికి ప్రపంచ భాగస్వామ్య దేశాల మద్దతు అవసరమని అభిప్రాయం వ్యక్తంచేశారు. దేశ భద్రత గురించి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థి తుల్లో సాంకేతికత, జాతీయ భద్రతను విభజించలేమని.. డిజిటల్, ఏఐ విప్లవంలో ఇది భాగమని అన్నారు .భారతదేశ ఆర్థికవ్యవస్థ వైపు ప్రపంచం చూస్తోందని జైశంకర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు రాజకీయ అస్థిరతను ఎదుర్కొంటున్నాయని..

3వ పేజీలో

## తల్లి, చెల్లిపై అసభ్య పోస్టులు పెట్టినా వదిలేస్తారా?: సీఎం చంద్రబాబు




దిల్లీ: సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణమని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడి తల్లి, చెల్లిపైన వారి పార్టీ నాయకులే అసభ్యకర పోస్టులు పెడుతున్నార న్నారు.దిల్లీలో పర్యటించిన చంద్రబాబు.. హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ప్రజల కోసం పనిచేసి అక్రమ కేసులకు గురికావడం తనను బాధించిందన్నారు. అక్రమ కేసులు పెట్టి 53 రోజులు వేధించారు.. చేయని తప్పునకు శిక్ష అనుభవించానని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఎక్కడా నిరాశకు గురికాలేదు, ధైర్యం కోల్పోలేదన్నారు. 53 రోజుల జైలు జీవితం.. మరింత పట్టుదల పెరిగేలా చేసిందని, ఆ పట్టుదలను ప్రజలకు సేవ చేయటానికి ఉపయోగిస్తున్నానని చంద్రబాబు చెప్పారు.

**సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయాలి...**

"సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నా యి. వ్యక్తిత్వ హననం జరుగుతోంది. మహిళలను కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారు. మమ్మల్ని మాత్రమే కాదు.. సొంత తల్లి, చెల్లిని కూడా బూతులు తిట్టిస్తున్న వాళ్లని ఏం చేయాలి? ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకూడదు అంటే ఎలా? సోషల్ మీడియాలో మహిళల్ని వేధించే వారిని ఎలా నియంత్రిం చాలనే అంశంపై తీవ్ర స్థాయిలో చర్చ జరగాలి. సామాజిక మాధ్యమాల్లో వేధించే సైకోలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రభాగాన నంబర్ వన్‌గా ఉండాలనేది లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. టెలికాం రంగంలో డీరెగ్యులేషన్ వల్ల పురోగతి ఉంటుందని రిపోర్టు ఇచ్చాను. దాన్ని అమలు చేయడం వల్ల టెలికాం రంగం వృద్ధి చెందింది. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని తీసుకొస్తున్నాం. దీని ద్వారా ప్రజలకు చేరువగా, సులువుగా మరిన్ని సేవలు అందిం చేం దుకు కృషి చేస్తున్నాం. తద్వారా ప్రజా సేవలను చివరి వ్యక్తి వరకు అందించాలన్నది మా లక్ష్యం. ఈ యుగంలో సమా చారమే ఓ పెద్ద నిధి. ఏఐ, డీప్ టెక్నాలజీలను ఉపయో గించి అన్ని రంగాల్లో పరిష్కారాలు సాధించవచ్చు. స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఏ మూల ఉన్నా మన పనులు చేసుకుంటూ పోవచ్చు.

3వ పేజీలో

## ఇక ఉగ్రవాదులు మనల్ని భయపెట్టలేరు: ప్రధాని మోదీ




దిల్లీ:గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే పాలసీలు తీసుకొచ్చాయని ప్రధాని మోదీ విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించామని పేర్కొన్నారు.శనివారం జరిగిన హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని కీలక ప్రసంగం చేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదం, తదితర అంశాలను ప్రస్తావించారు.

# ఎడిటోరియల్

## షాకిస్తున్న ట్రంప్ ఎంపికలు!

అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ రెండోసారి ఏలుబడి ఎలా ఉండబోతున్నదన్న చర్చలు ఒకపక్క సాగుతుండగా ఆయన తన టీం సభ్యుల పేర్లను వరసబెట్టి ప్రకటిస్తున్నారు.ఆ పేర్లు కొందర్ని ఆశ్చర్యపరుస్తుంటే, మరికొందర్ని దిగ్భ్రాంతిలో ముంచెత్తుతున్నాయి. తొలి బోణీ స్పేస్ ఎక్స్, టెస్లా సంస్థల అధిపతి ఎలాన్ మస్క్ కాగా, ఆయనతోపాటు వరసగా వివేక్ రామస్వామి, తులసీ గబార్డ్, మార్కో రుబియో, మాట్ గెట్జ్ వంటివారు కీలక పదవుల్లో కుదురుకోబోతున్నారని తేలింది.వీళ్లంతా వ్యాపారవేత్తలు, ఐశ్వర్యవంతులు... అన్నిటికన్నా మించి 'వెలుపలివారు' అయినందువల్ల తన ప్రభుత్వం సమర్థవంతమైన కార్పొరేట్ దిగ్గజంగా వెలిగిపోతుందని ట్రంప్ భావిస్తున్నట్టు కనబడు తోంది. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు అరుణ్ శౌరి ఆధ్వర్యంలో పెట్టుబడుల ఉపసంహరణ శాఖ ఉండేది. దాని పని నష్టజాతక పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటం. ఆ క్రమంలో సవ్యంగా నడుస్తున్న సంస్థలు సైతం ప్రైవేటుకు దక్కాయన్న విమర్శలుండేవి.ఇప్పుడు ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామిలతో ట్రంప్ అటువంటి పనే చేయించబోతున్నారు. మస్క్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సామర్థ్య విభాగం(డీఓజీఈ) ఏర్పడుతుంది. దానికి వివేక్ 'వెలుపలి సలహాదారు'గాఉంటారు. వచ్చే ఏడాది జూలైకల్లా ప్రభుత్వ వ్యయంలో 2 లక్షల కోట్ల డాలర్లు కోత పెట్టడమే ధ్యేయంగా వీరిద్దరూ నిర్ణయాలు తీసుకుంటారు.ప్రభుత్వోద్యోగుల సంఖ్య అపరిమితంగా ఉన్న దనీ, ఇందులో భారీగా కోతపెట్టడంతోపాటు ఉద్యోగాలన్నీ తాత్కాలిక ప్రాతిపదికనే ఉండటం అవసరమనీ తొలి ఏలుబడిలోనే ట్రంప్ తరచు చెప్పేవారు. అయితే సహచరుల హెచ్చరికతోముందడుగేయ లేకపోయారు. అందుకే కావొచ్చు... గతానుభవం లేనివారినే ఎంచుకున్నారు.అయితే ట్రంప్-మస్క్‌ల సఖ్యత ఎంతకాలం నిలుస్తుందన్నది అనుమానమే. ప్రభుత్వోద్యోగుల పని తీరుపై ట్రంప్, మస్క్‌లకు ఏకాభిప్రాయం ఉంది. అయితే కార్పొరేట్ సంస్థలు అన్యాయంగా సిబ్బందిని తొలగిస్తున్నాయన్న ట్రంప్ అభిప్రాయానికి మస్క్ వ్యతిరేకం. కార్మిక హక్కులు కాలరాయడాన్ని నిరసిస్తూ ప్రచారపర్వంలో చేసిన ప్రసంగాల వల్ల పలు కార్మిక సంఘాలు ట్రంప్‌కు అనుకూలంగా మారాయి. ఆయన విజయానికి దోహదపడిన అనేక అంశాల్లో ఇదొకటి.మస్క్ విష యానికొస్తే ఆయన ట్విట్టర్ (ఎక్స్)లోనూ, అంతకుముందు టెస్లాలోనూ భారీ యెత్తున ఉద్యోగులకు ఉద్వాసన పలికారు. దానిపై జాతీయ కార్మిక సంబంధాల బోర్డులో కేసులు కూడా నడుస్తున్నాయి. ఇక చైనాపై మస్క్‌కున్న ప్రేమ ఎవరికీ తెలియంది కాదు. 2020లో షాంఘైలో టెస్లా విద్యుత్ కార్ల కర్మాగారం మొదలయ్యాక ఒక్క చైనాలోనే మస్క్ ఆరు లక్షల కార్లు విక్రయించారు.పర్యావరణ పరిరక్షణ పేరిట పెట్రోల్, డీజిల్ కార్లకు బదులు విద్యుత్ కార్లు తీసుకురావటం పెద్ద కుట్రని ట్రంప్ అభిప్రాయం. దానికితోడు ఆయనకు చైనాపై ఉన్న వ్యతిరేకత మస్క్ వ్యాపార ప్రయోజనాలను దెబ్బతీసే ప్రమాదం ఉంటుంది. విదేశాంగమంత్రిగా ఎంపిక చేసుకున్న మార్కో రుబియో చైనాకు తీవ్ర వ్యతిరేకి, ఇజ్రాయెల్ అనుకూలుడు.ట్రంప్ హయాంలో వేధింపులు దండిగా ఉంటాయని అటార్నీ జనరల్‌గా మాట్ గెట్జ్ ఎంపిక వెల్లడిస్తోంది. తన ప్రత్యర్థి కమలా హ్యారిస్ మొదలుకొని ప్రతినిధుల సభ మాజీ స్పీకర్ నాన్సీ పెలోసీ, 2021 నాటి మూకదాడి కేసు విచారణలో ప్రముఖపాత్ర పోషించిన లిజ్ షెనీ వరకూ చాలామందిపై ఆయన ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నారు. అందుకే మైనర్లతో లైంగిక కార్యకలా పాలు, మాదకద్రవ్యాల వినియోగంవంటి ఆరోపణలున్నా ఉద్దేశపూర్వకంగా గెట్జ్‌ను ట్రంప్ ఎంపిక చేశారు. ట్రంప్‌పై నేరారోపణలు ముసురుకొని కేసులు వచ్చిపడిన తరుణంలో ఆయన వెనకదృఢంగా నిలబడటం గెట్జ్‌కున్న ఏకైక అర్హత.రిపబ్లికన్లలోనే వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ ఎంపిక సెనేట్‌లో గట్టెక్కుతుందా అన్న సందేహాలున్నాయి. అమెరికా త్రివిధ దళాధిపతుల కమిటీ చైర్మన్‌తో సహా సైనిక జనరల్లను తొలగించాలని కోరే ఫాక్స్ న్యూస్ ప్రెజెంటర్ హెగ్సెత్‌ను రక్షణ మంత్రిగా ఎంపిక చేయడం కూడా అత్యధికులకు మింగుడుపడటం లేదు. వైవిధ్యత పేరిట సైన్యంలో మైనారిటీ వర్గాలకూ, స్త్రీలకూ ప్రాధాన్యత పెరగటాన్ని చాలాకాలంగా హెగ్సెత్ ప్రశ్నిస్తు న్నారు.గతంలో సైన్యంలో పని చేసిన హెగ్సెత్‌వల్ల ప్రభుత్వంతో సైన్యానికి ఘర్షణ తప్పదని అనేకుల అంచనా. ఇక సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్‌గా పనిచేసిన తులసి గబార్డ్ వెనిజులా, సిరియా, ఉక్రెయిన్, రష్యా వ్యవహారాల్లో అమెరికా విధానాలు తప్పని అంటారు. ఆమెకు ఏకంగా 18 నిఘా సంస్థల కార్యకలాపాలను పర్యవేక్షించే నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ బాధ్యతలు అప్పజెప్పటాన్ని ఎవరూ జీర్ణించుకోలేక పోతున్నారు.ట్రంప్ ఏలుబడిలో వలసదారులను శ్వేతజాతి దురహంకారం బెడదతో సహా అనేకం చుట్టు ముడతాయి. దానికితోడు వీసా సమస్యలు, ఉద్యోగాల కోత తప్పవు. ఇక 'అమెరికా ఫస్ట్' అమలైతే వాణిజ్యయుద్ధం ఏ స్థాయిలో ఉంటుందో తెలుసు గనుక చైనాతో సహా అనేక దేశాలు ఆత్మరక్షణ విధానాలకు సిద్ధపడుతున్నాయి. డాలర్ దూకుడు అంచనాతో అమెరికా మార్కెట్లు వెలిగిపోతుంటే విదేశీ మార్కెట్లు వెలవెలబోతున్నాయి.ట్రంప్ టీంలో మార్కో రుబియో, హెగ్సెత్, ఉపాధ్యక్షుడు కాబోతున్న జేడీ వాన్స్‌తోసహా అందరూ ఉక్రెయిన్ యుద్ధం ఆపటమే తమ తొలి లక్ష్యమని ఇప్పటికే ప్రకటించారు గనుక ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీకి గత్యంతరం లేదు. నాటో దేశాలు ట్రంప్‌తోగతంలో ఉన్న అనుభవం వల్ల ఇప్పటికే దిక్కుతోచక ఉన్నాయి. మొత్తానికి ట్రంప్ రాకతో ఇంటా బయటా యథాతథ స్థితి తలకిందులు కాబోతోంది.

## తొర్రిగడ్డ పంపింగ్ స్కీంకు నిధులు మంజూరు చేయాలి

సీతానగరం :రాజానగరం నియోజ కవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అసెంబ్లీ లో మాట్లాడుతూ 30 వేల ఎకరాలకు సాగునీరు అంది ంచే పథకంమిర్తిపాడు బొబ్బిలంక, ములకలంక బ్రిడ్జిలకు నిధులు మంజూరు చేయాలి అన్నరు .రాజానగరం నియోజకవర్గంలో కీలకమైన తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీంకు గత ప్రభుత్వంలో నిధులు కేటాయించారు తప్ప ఒక రూపా యి కూడా ఖర్చు చేయలేదని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దీనివల్ల ఆ స్కీంకు కేటాయించిన నిధులు రద్దయి ఆగిపోయాయన్నారు.ఈ పంపింగ్ స్కీంకు తిరిగి నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తగిన చొరవ తీసుకొని రాజానగరం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.

## బోయకొండ ఆలయ చైర్మన్ పదవికి గంపల గంగరాజు అర్హుడు



రామసముద్రం.నవంబర్ 16 రాయల్ జర్నలిజం. మండల కేంద్రంలో దుర్గమ్మ ఆలయ ఆవరణములో వాల్మీకి సంఘ కులస్తులు సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో శక్తి క్షేత్రంగా విరాజల్లుతున్న శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవి బీసీ వర్గానికి చెందిన గంపల గంగరాజుకు కేటాయించాలని వాల్మీకులు పేర్కొన్నారు. శనివారం వాల్మీకి సంఘ నాయకులు మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలోని బ్రహ్మాక పుణ్యక్షేత్రం బోయకొండ దేవస్థానం రాష్ట్రవ్యాప్తంగా కాక పురుగు రాష్టం కర్ణాటక రాష్ట్రంలో కూడా ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలయంగా గుర్తింపు పొందింది. గంపల గంగరాజు 20 సంవత్సరాలకు పైగా బోయకొండకు తన వంతు సేవలు అందిస్తూ ప్రత్యక్షంగా పరోక్షంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. బోయకొండ దేవస్థానం చైర్మన్గా ప్రభుత్వం ఆయనకు ఒక అవకాశం కల్పించాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఆయన సేవలను గుర్తి అమ్మవారి ఆలయంలో మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని తెలిపారు.

## ఆహార సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన




లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం నవంబర్16( అన్నమయ్య జిల్లా)ఆహార సంరక్షణ ఫుడ్ ప్రాసెసింగ్ పై అవగాహన నైపుణ్యం కలిగి ఉండాలని కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి పేర్కొన్నారు.శనివారం లక్కిరెడ్డిపల్లి వెంకటేశ్వర బేకరీ నందు విద్యార్థులకు సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో టైం సెంటర్ ఫర్ లర్నింగ్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఫుడ్ ప్రాసెసింగ్ పై వృత్తి విద్యా ఉపాధ్యాయురాలు వీర పద్మజ విద్యార్థులకు అవగాహన కల్పించారు. బేకరీలో తయారు చేయు పదార్థాలు,కేకులు వంటి వంటల తయారీల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులకు అవగాహన కల్పించడంతో వారిలోని నైపుణ్యాలతో వారికి మంచి అవకాశాలు కల్పించవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో చెత్త వేస్తే కుళాయి, విద్యుత్ కనెక్షన్ కట్



రాయల్ జర్నలిజం,తాడిపత్రి నవంబర్ 16: అనంతపురం జిల్లాతాడిపత్రిలో బహిరంగ ప్రదేశంలో చెత్త వేస్తే కుళాయి, విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తామని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు..తాడిపత్రిలో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దని ఎన్నిసార్లు చెప్పినా ప్రజలలో మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన జేసీ.. ఇకపై చెత్త వేస్తే తిరిగి వారి నివాసంలో వేస్తామని తనదైన శైలిలో వార్నింగ్ ఇచ్చారు.. తాడిపత్రి అభివృద్ధి కోసం నేను పాటుపడుతూ ఉంటే ప్రజలు సహకరించకపోతే ఎలా అని ప్రశ్నించారు. మీరు మారండిని, మారకపోతే నన్ను ఊరు విడిపించండని ప్రజలను కోరారు. మీ పిల్లలకు మంచి చదువులు చెప్పించడం కాదు, క్రమశిక్షణ నేర్పించండి ప్రజలకు సూచించారు. ప్రపంచంలోనే కుబేరులంతా పెద్దగా చదువు రానివారేనని ఆలోచనలు సక్రమంగా పనిచేస్తే ప్రయోజకులవుతారన్నారు. తాడిపత్రిలో నల్లబండల పరిశ్రమలు స్థాపించిన వారంతా చదువురాని వారేనని వారు మంచి స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. ఆలయాలలో శివమాల అయ్యప్ప స్వామి మాల చేసిన వారు సేవ చేస్తే బాగుంటుందని హితవు పలికారు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి.కాగా, తాడిపత్రి అభివృద్ధి కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవని గతంలోనే స్పష్టం చేశారు జేసీ ప్రభాకర్ రెడ్డి.. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాం.. ప్రజలు తమ బంధువులు.. స్నేహితులు సహకరించాలని చేతులు జోడించి విన్నవించారు. ఇక, తాడిపత్రి చుట్టుపక్కల ఉన్న బైపాస్ రోడ్లలో చెత్తవేస్తే కేసులు నమోదు చేస్తామంటూ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు జేసీ ప్రభాకర్ రెడ్డి. నందలపాడు, సజ్జలదిన్నె పారిశ్రామిక వాడల్లో ఉన్న నల్ల బండలలో పాలిష్ వృథా రాళ్లు రోడ్ల పక్కన వేస్తే ట్రాక్టర్లు సీజ్ చేస్తామన్నారు. తాడిపత్రి అభివృద్ధి చెందిందంటే పరిశ్రమల వల్లే సాధ్యమైందన్నారు జేసీ॥% పరిశ్రమలు స్థాపించిన యజమానులు అందరూ బాగా చదువుకున్న వారేనని.. పారిశ్రామిక వాడల్లోని పరిశ్రమలు వేస్ట్ రాళ్లు రోడ్డు పక్కన వేస్తే పరిశ్రమలకు కరెంటు బంద్ చేయిస్తామని స్పష్టం గతంలోనే జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేసిన విషయం విదితమే..

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



రాయల్ జర్నలిజం,రాయచోటి నవంబర్ 16: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రధానోపాధ్యా యులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శనివారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ అధికారి రెడ్డి శేఖర్ తో కలిసి 57వ జాతీయగ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ను ఆయనఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన వికాసానికి, సామాజిక పురోగతికి సోపానాలు గ్రంథాలయాలన్నారు. యువకులు, విద్యావం తులు, విద్యార్థులు అందుబాటులో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంబేపల్లి బ్రాంచ్ గ్రంథాలయం రికార్డ్ అసిస్టెంట్ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ నవంబరు 14 నుండి 20వ తేదీ వరకు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తు న్నామన్నారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించు కోవడంతోపాటు డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంతేకాక విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం క్విజ్, క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. కావున విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమం నందు పాల్గొని గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు దేవ ప్రసాద్ రెడ్డి, పీఎం భాష, విజయ భాస్కర్, రవిశంకర్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం నందు జిపిడిపీ శిక్షణ కార్యక్రమం

### హాజరైన సర్పంచులు ఎంపీటీసీలు





రామసముద్రం.నవంబర్ 16 రాయల్ జర్నలిజం :రామసముద్రం మండలంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో రామసముద్రం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు, ఎంపీటీసీలకు,ఎంపీపీ మరియు జడ్పిటిసి లకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ఎంపీడీవో భానుప్రసాద్ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి రామసముద్రం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి కుసుమ కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనం తరం ఎంపీపీ కుసుమకుమారి మాట్లాడుతూ మండలంలోని వివిధ పంచాయతీలు అభివృద్ధికి సంబంధించి ప్రణాళిక బద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వస్తున్నటువంటి నిధులతో ప్రణాళిక బద్ధంగా వివిధ పనులను చేస్తూ గ్రామాలన్నింటినీ తద్వారా మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అవస రమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుని 2024- 25 కు సంబంధించి ఏ విధంగా ముందుకెళ్లాలో, నిధులను ఎంత శాతం ఏ ఏ పనులకు వాడాలో అన్ని విష యాలు సవివరంగా సర్పంచ్లకు,ఎంపీటీసీలకు వివరిం చడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, ఎంపీడీవో భానుప్రసాద్, మండల అధికారులు ,వివిధ గ్రామాలకు సంబంధించిన సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు పొందడమే లక్ష్యంగా చదువుకోవాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి




రాయల్ జర్నలిజం,బాపట్ల ,నవంబర్ 16 : డి ఎస్ సి ఉద్యోగాలకు ప్రభుత్వమే ఉచితంగా శిక్షణ ఇవ్వడం శుభపరిణామమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వం మెగా డి ఎస్ సి ప్రకటించనున్న నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు స్థానిక సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ప్రారంభించారు. ప్రారంభ సూచికగా జ్యోతి వెలిగించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే 17వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లాకు 700 పోస్టు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వమే 220 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రావీణ్యం పొందిన వారితో శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. కష్టపడి చదవండి, క్రమశిక్షణ అలవర్చుకో వాలని ఆయన సూచించారు. పోరాడితే పోయేదేమీ లేదు దాస్య శృంకలాలు తప్ప అంటూ కారల్ మార్క్స్ సూక్తులను ఆయన గుర్తు చేశారు. మీలోని నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకోవా లన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలంటూ స్ఫూర్తి దాయక ప్రసంగం చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు పొందడమే లక్ష్యంగా చదువు కోవాలన్నారు. ఉద్యోగాలుపొంది కుటుంబానికి అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని ఎదగాలన్నారు. మీ భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఉచిత శిక్షణాలు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. డి ఎస్ సి పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన శిక్షణ ఇస్తుందని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి జె రాజా దెబోరా అన్నారు. ప్రస్తుత 43 మంది అభ్యర్థులకు శిక్షణ ప్రారంభించామన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఎవరైనా శిక్షణ పొందటానికి రావచ్చన్నారు.నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కల్పించే అవకాశాలను అందిపుచ్చుకుని ఉద్యోగాలు పొందాలని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ఎస్ రాజశేఖర్ బాబు చెప్పారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉచిత శిక్షణ



ఇవ్వడం ఎంతో సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సాధికారత ఇంచార్జ్ అధికారి రాజేష్ దాసు, తహసిల్దార్, సలీమా, ఏసి సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి ఎస్సై భక్తవత్సలం



రాయల్ జర్నలిజం సంబేపల్లె నవంబర్ 16 : అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ వి. విధ్యా సాగర్ నాయుడు ఐపిఎస్. ఆదేశాల మేరకు జిల్లాలోని సంబేపల్లి మండలం పోలీసులు శనివారం విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. గంజాయి, మద్యం వంటి అక్రమ రవాణా అరికట్టేందుకు సంబేపల్లి స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రోడ్డు మార్గాలు, ముఖ్యమైన కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సంబేపల్లి ఎస్ఐ భక్తవత్సలం సిబ్బందితో హెల్మెట్ ధారణ, అవగాహన కల్పించారు. అధిక లోడ్ ,ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఫలితంగా అర్ధాంతర మరణాలు సంభవించి కుటుంబ సభ్యులను అనాథలుగా మిగుల్చుతున్నారన్నారు. అందుకే రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.

# మరాఠా గడ్డ నుంచి పవన్ మాస్ వార్నింగ్..!

(మొదటి పేజీ తరువాయి)

అన్యాయం పై ఈ రెండు పార్టీలు పోరాటానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కారణంగానే ఇక్కడి దేవాలయాలు భద్రంగా ఉన్నాయని చెప్పారు. మనమంతా విడిపోయి బలహీనులుగా ఉందామా.. కలిసి అభివృద్ధి వైపు అడుగులు వేద్దామా అని ప్రశ్నించారు. ఇక్కడ ఏ ప్రాంతాల వారున్నా.. వారందరిలో సనాతన ధర్మమే నినాదంగా కనిపిస్తోందని పవన్ చెప్పుకొచ్చారు.

**సహనం పరీక్షించవద్దు :** మహాయుతికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని పవన్ కోరారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం, మరాఠి సంస్కృతి కోసం, మరాఠి భాష కోసం ప్రజలంతా మహాయుతి కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ మధ్య కాలంలో ఓవైసీ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలకు పవన్ కౌంటర్ ఇచ్చారు. మహారాష్ట్ర ఛత్రపతి శివాజీ నేల అని.. అలాంటి బెదిరింపులకు ఎవరూ భయపడరంటూ హెచ్చరించారు. సాధ్యమైనంత శాంతంగా ఉంటాం, బరిస్తాం, కానీ.. హద్దులు దాటితే మంచిది కాదని పవన్ స్పష్టం చేసారు.

# బధిరుల పాఠశాలలో వైద్య సేవలు



రాయల్ జర్నలిజం,బాపట్ల ,నవంబర్ 16 బాపట్ల జిల్లా న్యాయ సేవధికార సంస్థ, బాపట్ల.. బధిరుల పాఠశాలలో వైద్య సేవలు, పిల్లలకు ప్రభుత్వం అందించవలసిన సాకర్యాలను గురించి జడ్జి ఆరా.. విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి... జిల్లా అడిషనల్ సివిల్ జడ్జి పవన్ కుమార్.బాపట్ల విభిన్న ప్రతిభావంతుల హక్కుల పరిరక్షణ సంబంధించి శనివారం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం బాపట్ల జిల్లా అడిషనల్ సివిల్ జడ్జి పవన్ కుమార్,ఆధ్వర్యంలో బాపట్ల డిఐఓ వెంకటేశ్వరరావు మెడికల్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో వెదుళ్లపల్లి ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల జూనియర్ కళాశాల నందు విద్యార్థిని విద్యార్థులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల జిల్లా అడిషనల్ సివిల్ జడ్జి పవన్ కుమార్ మాట్లాడుతూబీ పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించిన తెనాలి డాక్టర్లను అభినందించారు.. పిల్లలకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యను అందించాలని ప్రిన్సిపాల్ కు తెలిపారు. కళాశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని ఆరా తీశారు. విద్యార్థులకు మంచి భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలను దగ్గరుండి పర్యవేక్షించారు.. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్లను జడ్జి అభినందించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, రజియా, డాక్టర్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తల్లి, చెల్లిపై అసభ్య పోస్టులు పెట్టినా వదిలేస్తారా?: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

**కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే ఎన్నికల్లో పోటీకి అర్హత**

ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1 కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మన దేశంలో కూడా మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్‌మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం ఒక ప్రణాళికాబద్ధంగా అమల్లోకి తీసుకువస్తే.. 30-40 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పని చేసి దేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు భారత్‌కి వచ్చి పరిపాలించిన తరహాలో మనం కూడా ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలుతాం. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించి... కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలని చెబుతున్నా. మానవ వనరులు, నైపుణ్యాల అభివృద్ధి జరగాలి.. దానికి అనుగుణంగా పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒకటో తరగతి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి.

**వాజ్‌పేయీ పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు**

తెలుగుదేశం పార్టీ తొలి నుంచీ దేశ రాజీయాల్లో కీలక పాత్ర పోషించింది. దేశాభివృద్ధి కోసం తెలుగుదేశం ఎప్పుడూ ముందుంటుంది. భాజపాకి వాజ్‌పేయీ పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు. మోదీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతోంది. రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుంది. నరేంద్రమోదీ మా నాయకుడు. ఆయన నేతృత్వంలోనే ముందుకు వెళ్తాం. హరియాణా సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోదీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారు.

**మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుంది..**

ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తితో పాటు.. ఎన్డీఏ కూటమిపై జనానికి భరోసా కలిగింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని మేం ముందుగానే ఊహించాం.

చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓట్లు.. 93 శాతం సీట్లు కూటమికి ప్రజలు ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. జాతీయ స్థాయిలో కూడా భాజపాకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం. కూటమిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతున్నాం. మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుంది" అని చంద్రబాబు అన్నారు.

# జీరో అవర్.. డ్రైవర్ లేని కారులా తయారైందని వ్యాఖ్య.. రిప్లై ఇచ్చిన మంత్రి అచ్చెన్న

(మొదటి పేజీ తరువాయి)

నెహ్రూ మాట్లాడిన విషయం తెలిసిందే. ఇసుక పాలసీని ఆయన తప్పు పట్టారు. దీనివల్ల ప్రభుత్వానికి మంచి పేరు రావట్లేదని తేల్చి చెప్పారు. దీనిపై పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని, ఇసుక అమ్మకాల్లో అధికారుల జోక్యాన్ని తగ్గించాలని సూచించారు. గత విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.ఇప్పుడు తాజాగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ సభ్యుడు కూన రవికుమార్ గళం విప్పారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా జరిగే జీరో అవర్పై అసంతృప్తి వ్యక్తం చేశారు. జీరో అవర్‌లో సభ్యులు లేవనెత్తే సమస్యలు, అంశాల గురించి ఎవరు నోట్ చేసుకుంటున్నారో తెలియట్లేదని అన్నారు.జీరో అవర్.. డ్రైవర్ లేని కారులా ఉందని కూన రవికుమార్ వ్యాఖ్యానించారు. దీనికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందిస్తూ.. మంత్రులు ఉన్నారని, వాళ్లు నోట్ చేసుకుంటున్నారని, నిండు సభలో అలా అసత్యాలు మాట్లాడకూడదని హితవు పలికారు. దీనికి కూన రవికుమార్ బదులిస్తూ 10 మంది మంత్రులు ఉన్నారని, ఎవరు నోట్ చేసుకుంటున్నారని చెప్పారు.జీరో అవర్‌లో సభ్యులు లేవనెత్తే అంశాలను తాము నోట్ చేసుకున్నామంటూ ఒక మంత్రి లేచి సమాధానం ఇచ్చే సంప్రదాయం గతంలో ఉండేదని గుర్తుచేశారు. నోట్ చేసుకోకపోయినా అదొక ఆనందంగా ఉండేదని, ఇప్పుడు జీరో అవర్.. డ్రైవర్ లేని కారులా ఉందని అన్నారు.దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జీరో అవర్‌లో సభ్యులు ప్రస్తావించే అంశాలన్నీ శాఖలవారీగా మంత్రుల దృష్టికి వస్తుందని, అనంతరం దానిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామనే విషయాన్ని మళ్లీ సదరు సభ్యుడికి తెలియజేస్తామని అన్నారు.ఈ సభకు ఎలాంటి సమస్యను తీసుకొచ్చారో.. వాటిని పరిష్కరిస్తామని, మళ్లీ దాని గురించి ఆ సభ్యుడికి తెలియజేస్తామనే మాట ఇస్తున్నానని, దీనిపై అనుమానాలు అక్కర్లేదని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.అనంతరం కూన రవికుమార్ మాట్లాడారు. మంత్రి నోట్ చేసుకున్న అంశాలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వం నుంచి తీసుకున్న చర్యలకు సంబంధించిన సమాధానాలు కనీసం తరువాతి సభ సమావేశం అయ్యే నాటికి తమకు తెలియజేసినా తృప్తిగా ఉంటుందని, ఇది తన సలహా మాత్రమేనని చెప్పారు.

# ఆమె అగ్గిపుల్ల వెలిగించడం వల్లే ప్రమాదమా? ఝాన్సీ ఆసుపత్రి ఘటనలో కీలక విషయాలు

లఖ్‌నవూ: ఉత్తర ప్రదేశ్ లో ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయ్ మెడికల్ కళాశాలలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో మంటలు వ్యాపించి పది మంది శిశువులు సజీవదహనం అయిన విషయం తెలిసిందే.ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్న సమయంలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దుర్ఘటనకు ఓ నర్సు నిర్లక్ష్యమే కారణమని ప్రత్యక్ష సాక్షి ఒకరు ఆరోపించారు.హమీర్‌పూర్‌కు చెందిన భగవాన్ దాస్ అనే వ్యక్తి కుమారుడు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నాడు. ఘటన జరిగిన సమయంలో భగవాన్ దాస్ అక్కడే ఉన్నాడు. యూనిట్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ నర్సు ఆక్సిజన్ సిలిండర్ పైప్‌ను కనెక్ట్ చేస్తున్న సమయంలో దానిపక్కన మరో నర్సు అగ్గిపుల్ల వెలిగించిందని అందువల్లే ప్రమాదం జరిగిందని అతడు తెలిపాడు. అది ఆక్సిజన్ అధికంగా ఉన్న ప్రదేశం కావడంతో క్షణాల్లో మంటలు చుట్టుముట్టాయని.. వెంటనే నలుగురు పిల్లలను తన మెడకు బట్టలో చుట్టుకొని బయటకు పరిగెత్తానని అన్నాడు. ఇతరుల సాయంతో మరికొం తమంది చిన్నారులను కాపాడగలిగామన్నాడు. మంటలు వ్యాపించి.. దట్టంగా పొగలు కమ్ముకోవడంతో ఆసుపత్రిలో ఉన్నవారు భయంతో పరుగులు తీశారని.. దానివల్ల తొక్కిసలాట జరిగి అనేకమంది గాయాలపాల య్యారని పేర్కొన్నాడు. అయితే మంటలు అంటుకున్న సమయంలో సేఫ్టీ అలారాలు మోగకపోవడం, వార్డులో గడువు ముగిసిన అగ్నిమాపక పరికరాలు ఉండడంతో అందరు చిన్నారులను రక్షించలేకపోయామని ఆవేదన వ్యక్తంచేశాడు. ఈ ప్రమాదంపై రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ స్పందిస్తూ అగ్నిప్రమా దానికి కారణమైన వారిపై కఠినచర్యలు తీసుకుం టామని.. చిన్నారుల మరణాలకు కారణమైన వారిని వదిలిపెట్టమని అన్నారు.శుక్రవారం రాత్రి ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయ్ మెడికల్ కళాశాలలోని శిశువులకు చికిత్స అందించే ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన జరిగిన సమయంలో వార్డులో 47 మంది చిన్నారులు చికిత్స పొందుతున్నారు. మంటలు అంటుకున్న వెంటనే తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకొని బయటకు పరుగెత్తారు. ఆసుపత్రిలో ఉన్న గర్భిణులను వారి బంధువులు క్షేమంగా బయటకు తరలించారు. అయితే మంటల్లో చిక్కుకున్న పదిమంది చిన్నారులు సజీవదహనం అయ్యారు. ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ విచారం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తలా రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. క్షతగాత్రుల కు రూ.50వేల పరిహారం ఇస్తామని తెలిపారు.

# ట్రంప్ ఎన్నిక..అమెరికాకు మంచిదే: జై శంకర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమయంలో భారత్‌లో ఉన్న రాజకీయ సుస్థిరతను అవి గమనిస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్య దేశాల్లో మళ్లీ ఎన్నికవడం అంత సులభం కాదని.. అయినా తమ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రజలు మూడోసారి ఎన్డీఏకు పట్టం కట్టారని.. ఇది మామూలు విషయం కాదన్నారు. 7-8 శాతం వృద్ధి రేటును కొనసాగించడం ఇతర దేశాలకు సవాలుగా మారిందని జైశంకర్ పేర్కొన్నారు. దీంతో ప్రపంచదేశాలు భారతదేశ ఆర్థికవ్యవస్థ వైపు చూస్తున్నాయని.. భారత్‌లో వ్యాపారాలు చేయడానికి, పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# డెహ్రాడూన్ కారు ప్రమాదంలో వెలుగులోకి దారుణమైన అంశాలు!




న్యూఢిల్లీ :యుక్త వయసులో మంచి, చెడులు ఆలోచించే వివేచన ఉంటుంది. జీవితం ముందుకు సాగాలన్నా.. పాడు చేసుకోవాలన్నా.. యవ్వనమే టర్నింగ్ పాయింట్ అవుతోంది. ఏ మాత్రం రాంగ్ స్టెప్ వేసినా జీవితాలను చేజేతులారా నాశనం చేసుకున్న వాళ్లు అవుతారు.ఇదంతా ఎందుకంటారా? ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ కారు ప్రమాదం తర్వాత ఎన్నో గుణపాఠాలు నేర్పిస్తుంది. అసలేమైంది? డెహ్రాడూన్ కారు ప్రమాదం ఎలా జరిగింది? మృతదేహాలు శిరచ్ఛేదం ఎలా చేయబడ్డాయో తెలియాలంటే ఈ వార్త చదవండి.సిద్ధేష్ అగర్వాల్ (25) అనే యువకుడు టయోటా ఇన్నోవా కొత్త కారు కొనుగోలు చేశాడు. దీంతో తన స్నేహితులకు పార్టీ ఏర్పాటు చేశాడు. ఏడుగురు స్నేహితులు బాగా మద్యం సేవించారు. పార్టీ పూర్తి చేసుకున్న తర్వాత మంగళవారం (నవంబర్ 12) అర్ధరాత్రి 1:30కి సమయంలో లాంగ్ డ్రైవ్‌కు రెడీ అయ్యారు. విపరీతమైన వేగంతో గాల్లో దూసుకుపోతు న్నారు. నలుగురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు బాగా మద్యం సేవించి ఉన్నారు. అత్యంత వేగంగా దూసుకెళ్లడంతో నగరంలోని ఓఎన్ జీసీ చౌక్ దగ్గరకు వచ్చేటప్పటికీ ఒక ట్రక్కును వెనుక నుంచి ఢీకొట్టారు. అంతే కారు నుజ్జునుజ్జు అయిపోయింది. ముగ్గురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు అక్కడికక్కడే ఛిద్రం అయిపోయారు. కారు పైటాప్ లేచి పోవడంతో మృతదేహాలు శిరచ్ఛేదనం అయ్యాయి. ఆరుగురు తలలు లేకుండా పోయాయి. అంతేకాకుండా శరీరాలు కూడా గుర్తు పట్టలేనంతగా నుజ్జునుజ్జు అయిపోయాయి. సిద్ధేష్ అగర్వాల్ మాత్రం తీవ్రగాయాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతులు కునాల్ కుక్రే జా (23), అతుల్ అగర్వాల్ (24), రిషబ్ జైన్ (24), నవ్య గోయెల్ (23), కామాక్షి (20), గునీత్ (19)గా గుర్తించారు. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన కుక్రేజా మినహా అందరూ డెహ్రాడూన్‌కు చెందినవారే.ఇదిలా ఉంటే ఇంత ఘోరమైన ప్రమాదం జరిగి పిల్లలు చనిపోతే.. ఇప్పటి వరకు తల్లిదండ్రులు కూడా పట్టించుకోలేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా పోలీసులు కూడా పెద్దగా పట్టించుకోలేదని తెలుస్తోంది. ట్రక్కు డ్రైవర్‌ది తప్పులేదని తేల్చారు. ప్రస్తుతం ఈ ప్రమాదానికి సంబం ధించి ఎలాంటి కేసు కూడా నమోదు చేయలేదని సమాచారం. ఇదిలా ఉంటే యువతీ, యువకులు పార్టీ చేసుకున్న దృశ్యాలు మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఆలోచన మార్చుకున్న ముఖ్యమంత్రి



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్య ంలో ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమి ంచింది.ఆ కమిషన్ సిపార్స్‌ల ప్రకారం రిజర్వేషన్ వర్గీకరణ జరుగుతుంది. అదే విధానాన్ని ఆంధ్రప్రదేశ్ కూడా అనుసరించేందుకు నిర్ణయించింది. ఏకసభ్య కమిషన్‌ను నియమిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.దామాషా విధానాన్ని ఆపేసిన సీఎం..జనాభా దామాషా విధానంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితీ నాయకుడు మంద కృష్ణ మాదిగ ఇటీవల ముఖ్యమంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిసి రిజర్వేషన్ అమలుపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఆయన కోరిక మేరకు రిజర్వేషన్‌ల అమలు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కావాల్సిన సమాచారం తీసుకుని ముందుకు వెళ్లాలనుకున్నారు. జనాభా దామాషా పద్ధతిన రిజర్వేషన్‌ల అమలు అంటే ఎక్కడ ఏ కులం వారు ఎక్కువ మంది ఉంటే అందుకు అనుగుణంగా రిజర్వేషన్ అమలు చేయాల్సి ఉంటుంది. ఆ విధానాన్ని వద్దనుకున్న సీఎం కమిషన్ వేశారు.రెండు నెలల్లో నివేదికఎస్సీ వర్గీకరణపై సమగ్రమైన నివేదిక ఇచ్చేందుకు ఏక సభ్య కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను కమిషన్ చైర్మన్‌గా నియమించారు. 60 రోజుల్లో నిర్దిష్ట సిపార్స్‌లు చేయాలని కమిషన్‌కు ప్రభుత్వం సూచించింది. బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి 60 రోజుల్లో సిఫార్స్‌లు చేయాలని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకోవాలని, కావాల్సిన ఏర్పట్లు సాంఘిక సంక్షేమ శాఖ చూడాల్సిందిగా ఆదేశాల్లో పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా, జోన్ స్థాయిలో పరిశీలన చేయాలని, సమకాలీన సమాచారం ప్రకారం జనాభా గణనను పరిగణలోకి తీసుకుని సిఫార్స్‌లు చేయాల్సి ఉంటుంది. విద్యా, వైద్యానికి దూరంగా ఉంటున్న వారి వివరాలు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఆర్థికంగా వెనుకబడిన వారిని కూడా గుర్తించి వారికోసం ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా సిపార్స్‌లు చేయాల్సి ఉంటుంది. ఎస్సీల్లోని ముఖ్యమైన కులాలే కాకుండా ఉప కులాలను కూడా పూర్తిగా గుర్తించి హేతుబద్ధంగా వారికి రిజర్వేషన్ వర్తించేలా కమిషన్ సిఫార్స్‌లు ఉండాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.జనవరి నాటికి కమిషన్ సిఫార్స్‌లుఎస్సీ వర్గీకరణ జరిగి రిజర్వేషన్ అమలు జరిగేందుకు జనవరి నెలాఖరు వరకు సమయం తీసుకునే అవకాశం ఉంది. ఏక సభ్య కమిషన్ తన పనిని ఎప్పటి నుంచి ప్రారంభిస్తుందో అప్పటి నుంచి రెండు నెలల వ్యవధిలో సిఫార్స్‌లు అందాల్సి ఉంది. అంటే జనవరి నెలాఖరు నాటికి నివేదిక అందే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి వర్గీకరణ తరువాత వచ్చే రిజర్వేషన్ ఫలాలను ఎస్సీలు అందుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎస్సీలకు ఆంధ్రప్రదేశ్ లో రిజర్వేషన్ 15 శాతంగా ఉంది. ఇందులో ఎక్కువ రిజర్వేషన్ ఫలాలను మాలలు అనుభవిస్తున్నారంటూ మాదిగలు పోరాటం చేశారు. వర్గీకరణ ద్వారా ఎస్సీల్లోని అన్ని కులాలకు న్యాయం జరుగుతుందనే ఆలోచనలో ఎస్సీలు ఉన్నారు.

# టీటీడీ సంచలన నిర్ణయం.. ఇక వారికి తిరుమలలో నో ఛాన్స్?



అమరావతి :తిరుమల తిరుపతి ట్రస్ట్ బోర్డు కీలక నిర్ణయాల దిశ గా అడుగులు వేస్తోంది. టీటీడీ చైర్మన్ గా బొల్లినేని రాజగోపాల్ నాయుడు బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే.ఈనెల 18న తొలి సమావేశం జరగనుంది. ఇందులో కీలక నిర్ణయాలు ఉంటాయని సమాచారం. అయితే ఇప్పటికే టీటీడీ చైర్మన్ కీలక ప్రకటన చేశారు. టీటీడీలో హిందువులు మాత్రమే ఉండాలని ఈ ప్రకటన సారాంశం. టీటీడీలో అన్యమ తస్తుల అనే అంశం చాలా కాలంగా వివాదాస్పదంగా ఉంది. అన్య మతస్తులను టీటీడీ నుంచి తప్పించాలని ఉద్యమాలు జరిగాయి. కానీ ఇప్పటికీ అది నినాదం గానే ఉంది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. సి ఎస్ గా ఎల్వి సుబ్రహ్మణ్యం ఉన్నారు. ఆ సమయంలో తిరుమలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహి ంచారు. ఆయన ఉద్యోగుల ఇళ్లకు వెళ్లి విచారణ చేశారు. అన్య మతస్తులు అని అనుమానం వచ్చిన తర్వాత టీటీడీ ఉద్యోగుల ఇళ్లకు కూడా వెళ్లి పట్టుకున్నారు. అంతకుముందే మొత్తంగా 45 మంది ఉద్యోగులను అప్పట్లో తప్పించినట్లుగా తెలుస్తోంది. అయితే వారు కోర్టుకెళ్లడంతో ఆ ప్రక్రియ నిలిచి పోయింది. ఎల్వి సుబ్రహ్మణ్యం మొత్తం టీటీడీని సంస్కరించే ప్రయత్నం చేశారు. కానీ జగన్ సర్కార్ ఆయనను హఠాత్తుగా తప్పించింది. తరువాత కొన్ని సందర్భా లలో తిరుమలలో అన్యమత ఉద్యోగులు లేకుండా చేసేందుకు ప్రయత్నం చేసినందుకే ఎల్ వి సుబ్రహ్మణ్యం తప్పించారన్న విమర్శలు కూడా ఉన్నాయి.


**చాప కింద నీరులా అన్యమత ప్రచారం**

టీటీడీలో అన్యమత ప్రచారం చాప కింద నీరుల కొనసా గుతోందన్న అనుమానాలు ఉన్నాయి. ప్రధానంగా 2020లో దీనిని గుర్తించారు. ఈ అంశంపై దృష్టి సారించిన టీటీడీ విచారణ కూడా చేసింది. అయితే అంతకంటే ముందే టీటీడీలో అన్యమత ఉద్యోగులు ఉన్నారన్న విషయం వెలుగులోకి వచ్చింది. అన్యమత ప్రచారం చేస్తూ తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్న వారిని గుర్తించి 69 మందితో కూడిన ఓ జాబితాను రూపొందించింది. ఈ జాబితాలో టీటీడీలో ఉద్యోగాలు చేస్తున్న వారితో పాటు అక్కడే పదవీ విరమణ చేసిన మాజీ ఉద్యోగులు సైతం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అటు వంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిటిడి భావించింది. అటువంటి ఉద్యోగులను టీటీడీ నుంచి పంపించేయాలని కూడా అనుకున్నారు. కానీ ఎక్కడికి అక్కడే ఆ ప్రక్రియ నిలిచిపోయింది.

**అడ్డుకట్ట వేస్తోందా**

అయితే ఇటీవల పరిణామాల నేపథ్యంలో టీటీడీపై బలమైన చర్చ నడుస్తోంది. ఇటీవల టీటీడీ లడ్డు వ్యవహారం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. మరోవైపు అన్యమత ఉద్యోగస్తులు విషయం కూడా చర్చకు దారితీసింది. అన్య మతస్తులను టీటీడీలో ఉన్నత ఉద్యోగుల స్థానాల్లో కూర్చోబెట్టారని.. మాంసాహారం, గంజాయి, మద్యం వంటివి కొండపై విరివిగా దొరుకుతున్నాయని అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేనలో తీవ్ర ఆరోపణలు చేశాయి. తిరుమల కొండ పవిత్రత దెబ్బతినే ప్రమాదం ఉందని కూడా ఆందోళన వ్యక్తం చేశాయి. ఇటువంటి పరిస్థితుల్లో కూటమి అధికారంలోకి వచ్చింది. టీటీడీ ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేసింది. అయితే ఈ అన్ని మతస్తుల అంశాన్ని ఎలా పరిగణిస్తుందో చూడాలి.

# కార్తీక మాసం ఎప్పటితో ఆఖిరు .. పోలి స్వర్గం ఎప్పుడు - ఆ పేరెలా వచ్చింది!




అమరావతి : నవంబరు 2 న ప్రారంభమైన కార్తీకమాసం డిసెంబరు 01 ఆదివారం అమావాస్యతో ముగుస్తుంది. ఆ మర్నాడు నుంచి మార్గశిర మాసం ప్రారంభమవుతుంది.మొదటి రోజు వచ్చే పాడ్యమిని పోలి పాడ్యమి, పోలి స్వర్గం అంటారు. ఈ రోజు వేకువజామునే దీపాలు వదలడంతో కార్తీకమాసం పూర్తవుతుంది.నెల రోజుల పాటూ కార్తీకమాస నియమాలు అనుసరించినవారు పోలి స్వర్గం రోజు దీపాలు వెలిగిస్తారు. ఇంతకీ ఆ రోజుని పోలి స్వర్గం అని ఎందుకంటారు? ఎవరా పోలి? దీనికి సంబంధించి కార్తీక పురాణంలో ఓ కథ ఉంది. పూర్వం ఓ గ్రామంలో ఉమ్మడి కుటుంబంలో ఐదుగురు కోడళ్లుండేవారు. వారిలో చిన్నకోడలే పోలి. ఆమెకు దైవ భక్తి ఎక్కువ. కానీ ఆ దైవభక్తే శాపంగా మారి అత్తగారి ఆగ్రహానికి కారణమైంది. చిన్నకోడలి భక్తి చూసి ఓర్వలేని అత్త..తనకన్నా భక్తురాలు ఉండకూడదని భావించింది. అందుకే పోలిని ఏ పూజలు, నోములు, వ్రతాలు చేయనిచ్చేది కాదు..తనను అనుసరించే మిగిలిన కోడళ్లతో అన్నీ చేయించేది. కార్తీకమాసం రానే వచ్చింది. నెల రోజులూ ఇంటి పనులన్నీ చిన్నకోడలికి అప్పగించి మిగిలిన కోడళ్లను తీసుకుని నదీతీరానికి వెళ్లి స్నానమాచరించి దీపాలు వెలిగించి వచ్చేది అత్తగారు. అస్సలు నిరాశ చెందని పోలి...ఇంటి దగ్గరే పెరట్లో ఉన్న పత్తి నుంచి ఒత్తి చేసుకుని వెన్నను రాసి దీపం వెలిగించేది. నదికి వెళ్లినవాళ్లు తిరిగి వచ్చేసరికి ఆ దీపం కనిపించకుండా బుట్ట బోర్లించేది. ఇలా కార్తీకమాసం మొత్తం నెల రోజులూ దీపం వెలిగించింది. కార్తీకఅమావాస్య తర్వాత పాడ్యమి రోజు కూడా ఎప్పటిలా ఇంట్లో పనులు పూర్తిచేసుకుని దీపం పెట్టింది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా భక్తి తప్పని పోలిని చూసి దేవదూతలు దిగివచ్చారు. ఆమెను ప్రాణాలతోనే స్వర్గానికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. నదికి వెళ్లి వచ్చిన అత్తగారు, తోడికోడళ్లు పుష్పక విమానాన్ని చూసి ఆశ్చర్యపోయారు. తమ భక్తికి మెచ్చి అది వచ్చిందనుకున్నారు..కానీ దేవదూతలు పోలిని తీసుకెళ్లేందుకు సిద్ధమ య్యారు. తాము కూడా వెళ్లాలన్న పట్టుదలతో పోలి కాళ్లు పట్టుకుని వేలాడారు..అయినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపో యింది. స్వర్గానికి వచ్చేంత కల్మషం లేని భక్తి పోలికి మాత్రమే ఉందని చెప్పారు దేవదూతలు.కార్తీకమాసం అమావాస్య మర్నాడు వచ్చే పాడ్యమి రోజు దీపం వెలిగించి ఈ కథ చెప్పు కుంటే ...ఆమెలా స్వర్గానికి చేరుకుంటారని భక్తుల విశ్వాసం. ఈ నెల రోజులూ ఎలాంటి నియమాలు పాటించకపోయినా పోలి పాడ్యమి రోజు కనీసం 30 వత్తులు వెలిగి స్తారు..ఇలా చేస్తే నెల రోజులు దీపారాధన చేసిన ఫలితం దక్కుతుందని భావిస్తారు. ఈ రోజు బ్రాహ్మణులకు స్వయం పాకం, దీపదానం చేస్తారు. పోలిస్వర్గం తెలుగువారి కథ.. కార్తీకమాసంలో దీపం వెలిగించడం వెనుకున్న ప్రాధాన్యత మాత్రమే కాదు, నిష్కల్మ షమైన భక్తికి నిదర్శనం. ఆచరించాల్సిన నియమాలు సక్రమంగా ఆచరిస్తే జరగాల్సిన మంచిని ఎవరూ ఆపలేరన్నదే ఈ కథలో ఆంతర్యం...

# అయ్యప్ప భక్తులకు రైల్వే గుడ్ న్యూస్.. శబరికి ప్రత్యేక రైళ్లు



అమరావతి : ప్రతీ ఏడాదిలో లాగే ఈసారి కూడా అయ్యప్ప భక్తులు శబరిమల వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. మండల-మకరవిళక్కు సీజనులో భాగంగా ఇప్పటికే శబరిమల ఆలయాన్ని తెరిచారు.శనివారం తెల్లవారుజాము నుంచి భక్తుల దర్శనాలకు అనుమతిస్తారు. శబరిమల అయ్యప్ప దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.కాచిగూడ నుంచి కడప మీదుగా కొల్లాంలకు ఈ లనెలలో 4 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 14, 21, 28 తేదీల్లో 07133 నంబరు రైలు భక్తులకు అందుబాటులోకి రానుంది. కాచిగూడలో మధ్యాహ్నం 3.40 గంటలకు బయలుదేరే ఈ రైలు అదే రోజు రాత్రి 12.10 గంటలకు కడపకు చేరుకుంటుంది. ఇక కొట్టాయంకు చేరుకునే సరికి మరిసటి రోజు సాయంత్రం 6.50 గంటలు అవుతుంది.ఇక తిరుగు ప్రయాణంలో 07134 నెంబర్ రైలు ఈనెల 15, 22, 29 తేదీల్లో రాత్రి 8.30 గంటలకు కొట్టాయం నుంచి బయల్దేరి తర్వాతి రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు కడపకు చేరుకుంటుంది. ఇక కాచి గూడకు వచ్చే సరికి రాత్రి 11.40 గంటలు అవుతుంది. అదే విధంగా ఈ నెల 19,26వ తేదీల్లో కాచిగూడ నుంచి 07135 నెంబర్ రైలు మధ్యాహ్నం 12 గంటలకు బయల్దేరి రాత్రి 10.25 గంటలకు కడపకు చేరుకుంటుంది. ఆ తర్వాత మరుసటి రోజు సాయంత్రం 4 గంటలకు కొట్టాయంకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07136 నెంబర్ రైలు ఈ నెల 20, 27 తేదీల్లో సాయంత్రం 6.10 గంటలకు కొట్టాయంలో బయలుదేరి తర్వాత రోజు ఉదయం 11.50 గంటలకు కడపకు, 11.45 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.ఇక నాందేడ్ నుంచి కూడా ప్రత్యేక రైలును నడుపుతున్నారు. నాందేడ్ నుంచి ఈ నెల 16వ తేదీన 07139 నెంబర్ రైలు ఉదయం 8.20 గంటలకు బయలుదేరి.. మరుసటి రోజు తెల్లవారుజామున 2.50 గంటలకు కడపకు చేరుకుంటుంది. రాత్రి 10.30 గంటలకు కొల్లాం చేరుకుటుంది. ఇక తిరుగు ప్రయాణంలో 18వ తేదీన 07140 నెంబర్ రైలు తెల్లవారు జామున 2.30 గంటలకు బయలు దేరి రాత్రి 11 గంటలకు కడపకు, మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగుప్రయా ణంలో సికింద్రాబాద్ వరకు మాత్రమే అందుబాటులో ఉంది.ఇక మౌలాలీ నుంచి కూడా ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నారు. మౌలాలీలో ఈనెల 23, 30వ తేదీన 07141 నంబరు రైలు మధ్యాహ్నం 2.45 గంటలకు బయల్దేరి తర్వాత రోజు తెల్లవారుజామున 2.50 గంటలకు కడప, రాత్రి 10.30 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 25, డిసెంబర్? 2వ తేదీల్లో 07142 నంబర్? గల రైలు కొల్లాంలో తెల్లవారుజామున 2.30 గంటలకు బయల్దేరి, అదే రోజు రాత్రి 11 గంటలకు కడపకు, తర్వాతరోజు మధ్యాహ్నం ఒంటి గంటకు మౌలాలీకి చేరుకుంటుంది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# తిరుపతి- రామేశ్వరం టూర్ ప్యాకేజీని ప్రకటించిన ఐఆర్‌సీటీసీ




అమరావతి : పవిత్ర కార్తీక మాసం ఆరంభమైన నేపథ్యంలో.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రఖ్యాత శైవ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నా యి.తెల్లవారు జాము నుంచే పలు ఆలయాల్లో భక్తులు బారులు తీరి నిల్చున్నారు. భక్తి ప్రపత్తులతో దీపాలను వెలిగించి పూజలు చేస్తోన్నారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను కలుపుతూ ప్రత్యేక టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోన్న భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు.ఏడు రాత్రులు/ఎనిమిది పగళ్లు ఈ యాత్ర సాగుతుంది. ఈ నెల 21వ తేదీన ముంబై ఛత్రపతి శివాజీ టెర్మినస్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరుతుంది. సీఎస్టీతో పాటు, థానె, కల్యాణ్, కర్జాత్, లోనావాలా, పుణే, దౌండ్, కుర్దువాడి, షోలాపూర్, కలబురగి స్టేషన్లల్లో హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో భక్తులు బోర్డింగ్/డీబోర్డింగ్ అయ్యేలా ప్రయాణికులు తమ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు.ఈ ప్యాకేజీలో కన్యాకుమారి- రామేశ్వరం- మధురై- తిరుపతి ఆలయాలు ఉన్నాయి. కన్యాకుమారిలో వివేకానంద రాక్ మెమోరియల్, గాంధీ మండపం, అక్కడి ఆలయాన్ని సందర్శించవచ్చు. రామేశ్వరంలో వెలిసిన శ్రీ రామనాథ స్వామి ఆలయం, మధురైలో మీనాక్షి అమ్మవారి ఆలయం ఈ ప్యాకేజీలో ఉంది. తిరుమల శ్రీవారు, తిరుచా నూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకోవడంతో ఈ యాత్ర ముగుస్తుంది.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,880 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. థర్డ్ ఏసీ కోసం 27,630 రూపాయలు, సెకెండ్ ఏసీ కోసం 33,880 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.దేశంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను అనుసంధానిస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ.. భారత్ గౌరవ్ పేరుతో ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తోన్న విషయం తెలిసిందే. వీటికి ప్రయాణికుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. ప్రారంభమైన అన్ని చోట్ల కూడా ప్రయాణికుల ఆదరణ భారీగా ఉంటోంది.దీన్ని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు జోన్ల వారీగా భారత్ గౌరవ్ ప్రత్యేక రైళ్లను మరింత విస్తృతపరిచారు. వాటి ట్రిప్‌ల సంఖ్యనూ పెంచుతోన్నారు. ముమ్ముందు విజయవాడ/విశాఖపట్నం నుంచీ ఆయా పుణ్యక్షేత్రాలకు ఈ రైల్ కనెక్టివిటీని కల్పించే దిశగా చర్యలు తీసుకోవచ్చు.

# మహా వికాస్ అఘాడీ కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేరు:ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి దే అంతిమ విజయం అని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి మరియు ఏ.ఐ.సి.సి ఎన్నికల పరిశీలకులు కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల ఫలితాల భారతదేశం రాజకీయా లను మలుపు తిప్పనున్నాయని ఆయన పేర్కొన్నారు.మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో మరట్వాడ ప్రాంతానికి ఏ.ఐ.సి.సి సీనియర్ పరిశీలకుడిగా నియమితులైన రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య తో కలసి ముఖ్ హెడ్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సభలో మాట్లాడారు.ఈ ఎన్నికల్లో మహావికాస్ అగాఢీ కూటమి 200 పై చిలుకు స్థానాలలో గెలుపు సాధించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికల్లో మహారాష్ట్ర లోని 48 స్థానాలకు గాను 31 స్థానాల్లో ఎంవీఏ కూటమి సాధించిన విజయమే ఇందుకు తార్కాణమని ఆయన గుర్తు చేశారు.కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్,తెలంగాణా రాష్ట్రాలలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు పరుస్తున్నామన్నారు.

**తెలంగాణలో హామీలపై..**

తెలంగాణాలో 1.05 కోట్ల మహిళలు ఉచిత బస్ ప్రయాణం,500 రూపాయల సబ్సిడీతో గ్యాస్ సిలిండర్లు,50 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ వంటి హామీలను కాంగ్రెస్ నెరవేర్చిందన్నారు.ఈ కార్యక్రమాలు మహారాష్ట్రలో ఎంవీఏ పాలనకు నమూనా బ్లు ప్రింట్ గా నిలుస్తాయాన్నారు. మహారాష్ట్ర-తెలంగాణా రాష్ట్రాల నడుమ లెండి సచ ప్రాజెక్టు ను నిర్మించ నున్నట్లు ఆయన వెల్లడించారు.ఉభయ రాష్ట్రాల రైతాంగానికి ఈ ప్రాజెక్టు ప్రయోజనం చేకూరుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.


**ప్రాజెక్టులు గుజరాత్‌కు తరలింపు..**

బీజేపీ విభజన రాజకీయాలను ఆయన తూర్పారాబట్టారు. మహారాష్ట్రలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి చేసిన తప్పిదాలపై ఆయన మండిపడ్డారు.మహారాష్ట్ర లోని ప్రధాన పారిశ్రామిక ప్రాజెక్టులను గుజరాత్ కు తరలించి మహారాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలకు నష్టం కలిగించిన బీజేపీ కూటమని ఇక్కడి ప్రజలు తిరస్కరిస్తున్నారని ఆయన చెప్పారు. అధికారం లోకి వస్తే అమలు పరచనున్న ఐదు గ్యారెంటీలను ఆయన వివరించారు.

**మహనీయుల వారసత్వాన్ని కాపాడేది..**

రైతాంగానికి 3 లక్షల రుణమాఫీ,సమయానికి రుణాలు చెల్లించిన వారికి రూ.50,000 బోనస్,మహిళలకు నెలకు రూ. 3000 మహాలక్ష్మి పథకం,ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్యాభిమా,ఉచిత మందుల సరఫరా లతో పాటు కులగణన చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ రాష్ట్రంలో ఉద్భవించిన మహానేతలు ఛత్రపతి శివాజి మహారాజ్,జ్యోతిరావు పూలే,సావిత్రి బాయి పూలే ,డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ ల వారసత్వాన్ని కాపాడగలిగేది మహా వికాస్ అగాఢీ కూటమి మాత్రమేనని,అందుకు అనుగుణంగా ఇక్కడి ప్రజలు ఎంవీఏ కూటమిని ఆదరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# అమరావతిలో సింగపూర్ రీ ఎంట్రీ - కేంద్ర అంగీకరించేనా..!



అమరావతి :ఏపీ రాజధాని అమరావతిపై కూటమి ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంటోంది. వచ్చే నెల నుంచి రాజధానిలో నిర్మాణాలు చేపట్టాలని భావిస్తోంది. ప్రపంచ బ్యాంకు నుంచి రూ 15 వేల కోట్ల రుణం అందనుంది.ఇదే సమయంలో అమరావతిలో గతంలో మాస్టర్ ప్లాన్ విషయంలో సహకారం అందించిన సింగపూర్ ను మరోసారి భాగస్వాముల ను చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ మేరకు కేంద్రానికి అభ్యర్ధన చేసారు. కేంద్రం నిర్ణయం కీలకం కానుంది.

సింగపూర్ కు అనుమతివ్వండి : అమరావతి నిర్మాణంలో 2014-19 కాలంలో సింగపూర్ తో కలిసి ఏపీ ప్రభుత్వం పని చేసింది. రెండు ప్రభుత్వాల భాగస్వామ్యంతో మాస్టర్ ప్లాన్ తో సహా నిర్మాణాల పైన కలిసి పని చేసాయి. 2019 లో ప్రభుత్వం మారిన తరువాత సింగపూర్ అమరావతి ప్రాజెక్టు నుంచి దూరంగా ఉంది. అమరావతికి సంబంధించి సింగపూర్ మంత్రి ఈశ్వరన్ ఏపీ ప్రభుత్వంతో కలిసి కీలకంగా వ్యవహరించారు. ఆ తరువాత సింగపూర్ లో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పుడు తిరిగి అమరావతి పనులు ప్రారంభిస్తున్న వేళ తిరిగి సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు.

అమరావతి పై ఫోకస్ : ఇదే అంశం పైన ఢిల్లీ పర్యటనలో విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్‌తో చర్చించారు. అమరావతి కోసం సింగపూర్ తో భాగస్వామ్యం పునరుద్ధరించాలని కోరారు. అదే విధంగా పెట్టుబడుల కోసం విదేశీ కంపెనీలను ఏపీకి ఆహ్వానించా లని కోరగా.. అందుకు ఆయన సానుకూల ంగా స్పందించారు. ఇప్పుడు చంద్రబాబు ప్రతిపాదన పైన కేంద్రం నిర్ణయం అధి కారికంగా వెల్లడించాల్సి ఉంది. ఇక, సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్దిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ సమావేశం అయ్యా రు. గోదావరి- కృష్ణా- పెన్నా నదుల అనుసంధానంతో రాష్ట్ర రూపురేఖలు మారిపోను న్నాయని దీనికి కేంద్రం ఆర్థికంగా అండగా నిలబడాలని కోరారు.

కేంద్రానికి వినతులు : కేంద్ర ఆర్దిక మంత్రితో సమావేశం లో రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతల మైన విజయవాడను ఆదుకునేందుకు రాష్ట్ర జీఎస్టీపై తాత్కాలికంగా ఒక శాతం అదనపు సర్‌ఛార్జీని విధించేందుకు వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తిచేశారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదుల అనుసంధానానికి కేంద్రం సాయం చేస్తున్నట్లుగానే ఏపీకి సహకరించాలని నిర్మ లాను కోరారు. ఇందు కోసం తమ ప్రణాళికలను వివరించారు. దాదా పుగా రూ 60 వేల కోట్ల వరకు ఖర్చయ్యే ఈ ప్రాజెక్ట్ కు కేం ద్రం సహకరించాలని చంద్రబాబు వినతి పత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి ఈ రోజు మహారాష్ట్రలో బీజేపీ కూటమి తరపున ప్రచారానికి వెల్లనున్నారు. అక్కడ తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రచారం చేయనున్నారు.

# అటు పవన్.. ఇటు చంద్రబాబు: ఆ బెల్ట్‌లో ముంచినా తేల్చినా వాళ్లే..



అమరావతి : మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. అన్ని పార్టీలు కదనరంగంలోకి దిగాయి. జోరుగా ప్రచారాన్ని కొనసాగి స్తోన్నాయి.పోలింగ్ గడువు సమీపిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో రోడ్‌షోలు, బహిరంగ సభలతో హోరెత్తిపోతోంది మహారాష్ట్ర.288 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న మహారాష్ట్రలో నవంబర్ 20వ తేదీన పోలింగ్ షెడ్యూల్ అయింది. ఒకే విడతలో ఈ ప్రక్రియ పూర్తవుతుంది. అదే నెల 23వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలతో కలిపి అదే రోజున కౌంటింగ్ నిర్వహించనుంది ఈసీ. ఈ రెండు రాష్ట్రాల్లో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారనేది తేలేది అప్పుడే.అన్ని ప్రధాన పార్టీలు ఇప్పటికే తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. భారతీయ జనతా పార్టీ- శివసేన (ఏక్‌నాథ్ షిండే వర్గం)- నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్ వర్గం)కి చెందిన మహాయుటి, శివసేన (ఉద్ధవ్ థాకరే వర్గం)- నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్ వర్గం)- కాంగ్రెస్ సారథ్యం లోని మహా వికాస్ అగాఢీ పోటా పోటీగా ఎన్నికల ప్రచా రాన్ని సాగిస్తోన్నాయి. ఓటర్లను ఆకట్టు కోవడంలో సర్వ శక్తులనూ ఒడ్డుతున్నాయి. మహాయుటి తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్ సహా బీజేపీ సీనియర్లందరూ ప్రచారబరిలో దూకారు. మహా వికాస్ అగాఢీ నుంచి మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ఉద్ధవ్ థాకరే హోరాహోరి ప్రచారం సాగిస్తోన్నారు.ఈ పరిణామాల మధ్య ఎన్డీఏ భాగస్వామ్య పక్షం జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా మహారాష్ట్రలో పర్యటించనున్నారు. మహాయుటి అభ్యర్థుల తరపున ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ కూడా ఖరారైంది.నేడు, రేపు మరాఠ్వాడా, విదర్భ, మహారాష్ట్ర పశ్చిమ ప్రాంత జిల్లాల్లో పర్యటించనున్నారు పవన్ కల్యాణ్. ఆయా ప్రాంతాల్లో తెలుగు వాళ్లు పెద్ద సంఖ్యలో నివసిస్తోండటమే దీనికి కారణం. ఈ రెండు రోజుల్లో ఆయన సుడిగాలి పర్యటనలను నిర్వహిస్తారు.అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా మహారాష్ట్ర ఎన్నికల ప్రచారబరిలో దిగబోతోన్నారు. తెలుగు బెల్ట్ థానె, భీవండి, వర్లీల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. ప్రస్తుతం చంద్రబాబు ఢిల్లీలో ఉన్నారు. శుక్రవారం రాత్రే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌తో భేటీ అయ్యారు.ఈ మధ్యాహ్నం ఢిల్లీ నుంచి బయలుదేరి ముంబైకి చేరకుంటారు. అనంతరం సాయంత్రం థానెలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. థానె.. ఏక్‌నాథ్ షిండే సొంత జిల్లా. ఇక్కడి కొప్రి-పచ్‌పకడీ నియోజకవర్గం నుంచి ఆయన పోటీలో నిలిచారు. 2009, 2024, 2019 ఎన్నికల్లో ఆయన ఇక్కడి నుంచే ఎన్నికయ్యారు. మరుసటి రోజు భీవండి, వర్లీల్లో ప్రచారం చేస్తారు చంద్రబాబు.ఆయా ప్రాంతాల్లో తెలుగు ప్రజలు పెద్ద సంఖ్యలో నివసిస్తోన్నారు. విద్య, ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం ఏపీ, తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లిన వాళ్లు ఆయా ప్రాంతాల్లో స్థిర నివాసం ఉంటోన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపోటములను నిర్దేశించే స్థాయిలో ఉంది తెలుగు వాళ్ల ఓటుబ్యాంక్. అందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను బరిలో దించింది బీజేపీ హైకమాండ్.

# ఏపీలో ఇక రెండు రకాల పాఠశాలలు - టీచర్ల బదిలీపై నిర్ణయం..!



అమరావతి :ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుం టోంది. విద్యా వ్యవస్థలో సంస్కరణల దిశగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా కొత్తగా వచ్చే ఏడాది నుంచి రెండు రకాల ప్రాథమిక పాఠశాలలు నిర్వహించాలని నిర్ణయిం చింది.ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ డాక్యుమె ంట్ సిద్దం చేస్తున్న ప్రభుత్వం త్వరలో అధికారిక నిర్ణయాలు ప్రకటించనుంది. అదే విధంగా పేరెంట్స్ కమిటీ తో భేటీ ..టీచర్ల బదిలీల పైన ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చింది.

మార్పుల దిశగ : ఏపీలో విద్యా వ్యవస్థలో సమూల మార్పు ల దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి రెండు రకాల ప్రాథమిక పాఠశాలలు నిర్వహి ంచనుంది. బేసిక్ ప్రాథమిక పాఠశాల, ఆదర్శ పాఠశాలలుగా నిర్వహించేలా ప్రతిపాదనలు సిద్దమ య్యాయి. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ డాక్యు మెంట్ సిద్దం చేస్తున్న అధికార యంత్రాంగం తాజాగా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించారు. తాజా ప్రతి పాదనల మేరకు బేసిక్ ప్రాథమిక పాఠశాలలో 20 మంది లోపు పిల్లల వరకు ఒక ఎస్జీటీని కేటాయించనుంది. అదే విధంగా 60 మంది పిల్లలు ఉంటే ఇద్దరు ఎస్జీటీలు ఉండేలా కసరత్తు చేస్తోంది.

కొత్త ప్రతిపాదనలు : అదే విధంగా ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఎస్జీటీని ఇవ్వనుండగా..120 మంది విద్యార్థుల కంటే ఎక్కువ ఉన్న పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిని నియమించనుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలల విధానం పూర్తిగా రద్దు చేయాలని సూత్ర ప్రాయంగా నిర్ణయానికి వచ్చారు. ఇక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6,7,8 తరగతుల్లో 30మంది కంటే తక్కువ ఉంటే వాటిని ప్రాథమిక పాఠశాలలుగా గుర్తించనున్నారు. వాటిల్లో 60 కంటే ఎక్కువ మంది ఉంటే ఉన్నత పాఠశాల లుగా మార్చాలని నిర్ణయిం చారు. పదోన్నతులకు సంబంధించి అన్ని జిల్లాల్లోనూ సీనియారిటీ జాబితాలను మెరిట్ కం రోస్టర్ విధానంలోనే షెడ్యూల్ ప్రకారం ప్రమోషన్స్, బదిలీలు చేయాలని భావిస్తున్నారు.

బదిలీల ప్రక్రియ : ఉపాధ్యాయుల బదిలీ విధానంలోనూ కీలక మార్పుల దిశగా కసరత్తు జరుగుతోంది. ప్రతీ ఏటా మే లో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఇక నుంచి బదిలీల విషయంలో కేటగిరీల వారీగా సర్వీసును పరి గణలోకి తీసుకోనుంది. ప్రధానోపాధ్యాయులకు కనిష్ఠంగా రెండేళ్లు, గరిష్ఠంగా ఐదేళ్లు, ఉపాధ్యాయులకు కనీసం రెండేళ్లు, గరిష్ఠంగా 8ఏళ్ల సర్వీసును పరిగణనలోకి తీసుకునేలా ప్రతిపా దనలు సిద్దం అవుతున్నాయి. హెచ్‌ఆర్ఏ 16% ఉన్న వాటిని కేటగిరి-ఎ, 12% వాటిని కేటగిరి-బి, 10% ఉంటే కేటగిరి-సి, 5వేల కంటే జనాభా తక్కువగా ఉంటే కేటగిరి-డీగా ఖరారు చేయనున్నా రు. ఏప్రిల్ 10 నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభం కానుంది.

# Tamil Nadu School Education minister's son chooses French over Tamil triggers row



Chennai: Tamil Nadu School Education Minister Anbil Mahesh Poyyamozhi's son, Kavin's language choice in school, of French over his mother tongue Tamil sparked controversy.The DMK minister presented his son a award at a ceremony held at Anna University in Chennai on Friday. What's raised eyebrows is that Kavin, who studies in a private international school in Mylapore CIT Colony, doesn't take Tamil as a language subject, instead opting for French in school.The opposition is questioning the irony of the situation, where the son of the School Education Minister, a DMK leader, is studying in an international school rather than a government school or following the government curriculum. This contradicts the DMK government's stance on promoting Tamil language and opposing Hindi.Tamil Nadu School Education Minister's language choice option in school sparks controversyCritics argue that this highlights the disparity between the DMK government's policies and the actions of its leaders. "The DMK government will do politics by promoting the Tamil language. It will oppose Hindi. It will tell poor students to study Tamil. But only DMK politicians will run a school that teaches Hindi. They will make their children study a language other than Tamil in private schools. Is this the social justice of the Dravidian model government? "Furthermore, when asked about his project idea, Kavin replied that he didn't contribute much to it and only learned about it the day before. This has raised questions about whether the project was suddenly included in the award ceremony or if Kavin's involvement was last-minute.Anbil Mahesh Poyyamozhi has been serving as the School Education Minister since May 7, 2021, and is also the District Secretary for Trichy district-South of the Dravida Munnetra Kazhagam (DMK) party.

# Nayab Singh Saini strongly responded to the statement made by Punjab CM regarding the new Vidhan Sabha of Haryana

Haryana Chief Minister Sh Nayab Singh Saini has strongly responded to the statement made by Punjab Chief Minister Sh Bhagwant Mann regarding the new Vidhan Sabha of Haryana in Chandigarh.Sh Saini said that the Punjab Governm ent should focus on the welfare of farmers instead of diverting the attention of people from real issues by making such statemen ts.He reiterated that Haryana also has a right over Chandigarh and urged Punjab's leaders to avoid indulging in petty politics over the matter of the Vidhan Sabha. The Chief Minister was addressing a press conference here today. MLAs namely Sh Ram Kumar Gautam, Sh Randhir Panihar, Sh Vinod Bhayana and Sh Devendra Kadian were also present on the occasion.He said that the Punjab Chief Minister claimed that he would not allow the Haryana Vidhan Sabha to be built in Chandigarh. Sh Nayab Singh Saini, while advising Sh Bhagwant Mann, urged the Punjab government to work in the interest of people. Sh Saini reminded that Haryana is the younger brother of Punjab.Therefore, do not create animosity or spoil the brotherhood by making such statements. He further criticized the Punjab government for failing to purchase crops from its farmers and for not ensuring the payment of Minimum Support Price (MSP).He called on the Punjab government to prioritize the betterment of its farmers and work towards improving their condition, instead of diverting public attention by making statements on the construction of the Haryana Vidhan




Sabha.Chief Minister Sh Bhagwant Mann should focus on addressing the issues in Punjab and not to concern himself with Haryana's mattersSh Nayab Singh Saini said that the Punjab government should take concrete steps in the interest of its farmers. He advised Punjab Chief Minister Sh Bhagwant Mann to focus on addressing the pressing issues in Punjab and not to concern himself with Haryana's matters.Sh Nayab Singh Saini emphasized that misleading statements only divert attention from real concerns and urged Sh Mann to refrain from such remarks. He said that driven by poli tical motives, the leaders of Punjab had first stopped Haryana's SYL water and now they are talking about stopping the Haryana Vidhan Sabha from being built.The people of Punj ab share a strong bond with Haryana and want Haryana should get SYL water. He expressed disappointment with the cheap politics being played by some Punjab leaders.

**The public will teach a lesson to the Punjab government**

While taking a dig at the Punjab Government, Sh Nayab Singh Saini said that the previous governments in Punjab have indulged in the same kind of politics. He criticized Congress and Aam Aadmi Party (AAP) for failing to work in the best interest of the people of Punjab, pointing out that they are the two sides of the same coin. He said that people are well aware of the truth and will teach a lesson to the Punjab Government. Congress leaders talked extensively, but did not work on the ground. As a result, farmers are deeply disillusioned with the Congress partyThe Chief Minister said that while Congress leaders talked extensively, they did not work on the ground. As a result, the farmers are deeply disillusioned with the Congress party. He said that Congress lacked policy and the intention.In contrast, he said, the Haryana government has both the policy and the intention to support and uplift farmers, and is continuously working toward that goal. He said that farmers in Punjab were forced to block roads just to sell their crops. Even then, many of them were unable to sell their produce and did not receive the payment on Minimum Support Price (MSP).Sh Nayab Singh Saini said that the present State Government has always prioritized the welfare of farmers and worked tirelessly to strengthen and empower them. He said that even during the elections, the dedicated efforts of government officers ensured that every grain of the farmers' produce was purchased.The Chief Minister expressed his appreciation for the officers, stating that their hard work and commitment deserve heartfelt congratulations.

# India's Most Advanced Satellite Launch From US Is Elon Musk's 'Trump' Card

SpaceX, the company owned by 'The First Buddy' of US President-elect Donald Trump, is the first big beneficiary of a multi-million dollar deal inked by India's space agency. Early next week, SpaceX's Falcon 9 rocket will take India's most modern communications satellite GSAT-20, also called GSAT N-2, into orbit.This is the first of many commercial engagements the Indian Space Research Organisation (ISRO) has with SpaceX. While some say ISRO and SpaceX are competitors for low-cost launches, in the global commercial space market no one doubts that SpaceX is way-way ahead.It is well-known that Donald Trump and Prime Minister Narendra Modi share a great bond with each calling the other "my friend". The maverick entrepreneur Elon Musk is also friends with both of them, with Elon Musk saying he is "a fan of Modi". The optics and timing of the space launch are just right, but incidentally the deals predate the American election results, and hence the critics of either Washington DC or New Delhi cannot raise "crony capitalism" .The GSAT-N2 will be launched



from Cape Canaveral in the US. Made by ISRO, this 4,700 kg satellite was too heavy for Indian rockets to carry,hence the foreign commercial launch. India's own rocket 'The Bahubali' or the Launch Vehicle Mark-3 could have at best lifted a maximum of about 4,000-4,100 kg into a geostationary transfer orbit.India had till now leaned on Arianespace to launch its heavy satellites, but at present it does not have any operational rockets and the only reliable option India had was to go with SpaceX. Chinese rockets are a no-go for India, and Russia is not able to offer its rockets for commercial launches due to the conflict in Ukraine."We got a good deal on this maiden launch with SpaceX," Radhakrishnan Durairaj, Chairman and Mana ging Director of New Space India Ltd (NSIL), the Bengaluru-based commercial arm of ISRO, told NDTV."The price for launching this particular satellite... the technical compatibility and also the commercial deals... I would say it was a good deal for us, for launch ing such a heavy satellite on SpaceX's Falcon 9 rocket," he said.ISRO made GSAT-N2, with a lift-off mass of 4,700 kg, and has a mission life of 14 years. It is a purely commercial launch being front-ended by NSIL. The satellite is equipped with 32 user beams, comprising eight narrow spot beams over the northeast region and 24 wide spot beams over the rest of India. These 32 beams will be supported by hub stations located within mainland India. It will also help enable inflight Internet connectivity.Elon Musk and former Republican presidential candidate Vivek Ramaswamy will lead the newly created Department of Government Efficiency (DOGE), Donald Trump had announced on Wednesday, Elon Musk, a fan of PM Modi, during a meeting with the Prime Minister on June 21, 2023 had said, "I'm incredibly excited about the future of India. India has more promise than any large country in the world. He (PM Modi) really cares about India as he's pushing us to make significant investments in India. I am a fan of Modi. It was a fantastic meeting and I like him quite a lot."It is estimated that this single dedicated commercial launch of the Falcon 9 rocket to lift India's communications satellite will cost $60-70 million.Over the last few months, the Tesla chief has been asking India to grant SpaceX licence to sell satellite-based Internet services in India using its Starlink Constellation. "I look forward to bringing Starlink to India where it will help remote villages," Elon Musk said in June 2023.This week, Telecom Minister Jyotiraditya Scindia said Elon Musk-owned Starlink is yet to comply with security norms, and a licence for satellite communications services will be issued only after they meet all the requirements for services in India. The satellite communication services major is in the process of completing all the requirements and will get a licence once they complete the process, the minister added."We are more than happy to give them (licence) if they (Starlink) comply with all the conditions. You have to look at it from a security perspective, making sure that all security concerns are addressed. When they do that we will be more than happy to give it. Obviously, they are in the process of doing it," Mr Scindia said.India has also inked another commercial deal with the Housto n-based company Axiom Space to send an Indian astronaut to the International Space Station onboard the SpaceX Falcon 9 and Crew Dragon human space flight system. That deal is expected to cost $60 million. Earnings by SpaceX from the mission to send the astronaut could be much lower as four astronauts are sharing the flight.

# Big worry for India, US as China unveils 6th gen supersonic fighter jet that can drop bombs from...

The Zhuhai Airshow 2024, which kicked off on November 12, has witnessed some of the latest and arguably, greatest, in next generation of fighter jets by China and its allies like Russia, however, the star of the show so far, has undoubtedly been China's futuristic 6th-generation fighter jet which can fly at supersonic speeds and even drop bombs and munitions from space.

**China's 'White Emperor' supersonic fighter jet**

Developed by the Aviation Industry Corporation of China, an aerospace and defense conglomerate owned by the Chinese government, the "Baidi" or "White Emperor" fighter jet is a sleek and futuristic bleeding-edge warplane, which, China claims, has the ability to break through the Earth's atmosphere and can operate in space.The Baidi jet, part of China's ambitious Project Nantianmen, a research initiative to explore future aerospace technologies, has been conceived as an "integrated space-air fighter,", boasting the capability of supersonic flight which allows its to break through Earth's atmosphere and operate in space, as per information given at the Zhuhai air show. Although, there is no information about the jet's specification, but some key insights are offered by its placard, which states that the fighter aircraft features an expanded internal weapons bay to house heavy air-to-ground munitions, a clear indication that its being readied for combat use."The Baidi Type B fighter has also received a comprehensive avionics upgrade, enhancing cockpit ergonomics and sim plifying maintenance procedures, which effectively boosts its deployment capability and operational efficiency," it states.

**Baidi fighter jet features**





Apart from its supersonic flight and advanced combat capabilities, the Baidi fighter jet has a sleek, futuristic design, which offers a glimpse into China's future plans to build an advanced air force. An other notable feature is the Baidi's cockpit, which has been described as "extremely spacious" and features a "futuristic" can opy. However, despite China's claims ab out their shiny new sixth-generation warplane, military observers remain skeptical, noting that while the fighter is undoubtedly an "exciting concept", its true capabilities are still an uncertain and untested entity.Yet, China's unveiling of the the Baidi supersonic jet has without a doubt, raised concerns for its rivals, especially the United States, its allies, as well as to some extent, India, as the red nation moves to become an ultra-modern military force.

# PM Modi Leaves Jharkhand In Another Plane After His Aircraft Faces Technical Snag



A Delhi-bound aircraft carrying Prime Minister Naren dra Modi faced a technical snag at Jhar khand's Deoghar Airport on Friday, causing a delay in his return to the national capital, said officials aware of the matter.The incident occurred when PM Modi returned to the airport to fly back to Delhi after concluding his election campaign in the poll-bound state of Jharkhand.In a swift response to the situation, the aircraft was grounded and the technical teams worked to resolve the snag, said officials. They have not yet revealed the cause of the technical glitch in the aircraft carrying the Prime Minister.The Prime Minister today held two rallies in Jharkhand as part of the Janjatiya Gaurav Diwas celebrations, an event honouring tribal hero Birsa Munda. These rallies marked significant importance as it comes just a few days ahead of the final phase of voting for the Jharkhand election on November 20.Modi was supposed to return to New Delhi on the Air Force plane after addressing a rally in Bihar's Jamui, around 80 km from Deoghar, officials told news agency PTI. "The aircraft could not be rectified on time. PM had to wait for more than two hours," said Deoghar Deputy Commissioner Vishal Sagar.While the Prime Minister waited for the issue to be resolved, the region's airspace was declared a "no-flying zone".In a related incident, Leader of Opposition Rahul Gandhi faced a delay after his chopper was grounded in Jharkhand's Godda awaiting clearance from Air Traffic Control (ATC).The chopper took off after an unexpected delay of 45 minutes amid high-stakes campaigning for the final phase of the Jharkhand assembly elections.The Congress alleged it to be a conspiracy to disrupt Gandhi's election campaign schedule in Jharkhand. The party leaders pointed towards PM Modi's Chakai rally, about 150 Kms from Godda, claiming that the ATC prioritised PM's event over Leader of Opposition.In a letter to the Chief Election Commissioner, Congress leader Jairam Ramesh said all subsequent programmes of Rahul Gandhi in Jharkhand were delayed or cancelled because their scheduled flight at 1:15 pm was not allowed. Ramesh said Gandhi's team was informed that a no-fly zone restriction was in effect due to the protocol of other leaders in the vicinity."We request your Commission to urgently intervene in this situation and ensure that the level-playing field is not disrupted in such a manner. If such a situation is allowed to prevail, then the ruling regime and its leaders can always take undue advantage of such protocols and limit the election campaign of opposition leaders," he wrote.Responding to the issue over Rahul Gandhi's chopper, BJP co-in-charge for Jharkhand Assembly elections and Assam Chief Minister Himanta Biswa Sarma said that such practices took place when former PMs like Rajiv Gandhi and Manmohan Singh visited any state. "You are such a big leader (Gandhi), can't you take a rest for 15 minutes? You should feel good to have 10 minutes of extra time in Jharkhand,"

# Dehradun Innova accident: What survivor's father appealed amid BMW race, party video 'rumours'



Dehradun Innova accident: The father of the sole survivor in the horrific Dehradun car accident appealed to the media not to spread any rumours about the incident, urging society to show compassion for the six youngsters who lost their lives in the accident.speaking to India Today TV, Vipin Agarwal, the father of Siddhesh, urged the public not to believe in half-truths about the accident.In the public appeal, Vipin said, "The public should refrain from spreading half-truths and unverified rumours about the circumstances that led to the accident. "Urging the people to show compassion and empathy, the father said, "We have lost six children. The families of these six children are in such deep distress that we cannot overcome it. One child is in the ICU now, and he is on a ventilator.""The investigation is already going on, and the truth will come out. Please don't believe these rumours," he said amid multiple claims that the group had been partying before the accident, and were allegedly intoxicated.No medical report or autopsy has confirmed alcohol consumption yet.The appeal by Siddhesh's father comes as multiple conspiracy theories are flying about regarding the Dehradun accident, alleging consumption of alcohol and a street race with a BMW car.

**Rumours surrounding Dehradun car accident**

A claim circulating on social media regarding the accident suggests that the youths were partying and consuming alcohol before boarding the car, which later collided with a container, resulting in the deaths of six out of seven passengers. This claim was supported by a video showing a group of people partying, but the police have not confirmed whether the video features the victims.Further, no official source has confirmed if the six victims were drunk or not.HT.com also could not independently verify the authenticity of the video.Another claim was that the Toyota Innova car was in a "street race" with a BMW car on the route. The luxury car was able to speed past the victims' vehicle which "hurt the ego" of the driver and he resorted to speeding. However, this claim was debunked by the police by watching the CCTV camera footage of the route the youngsters took. Acco r ding to the CCTV camera, the Innov a MUV only reached dangerous speed levels minutes before the accident. Another rumour was that the victims were leaning out of the window or the open sunroof while the car was speeding, which led to two of the victims getting decapitated. However, there has been no confirmation of this rumo ur. The head injuries are believed to be due to the high impact of the crash.

# Cabinet Rank For Madhavi Reddy, Good Decision!

Kadapa MLA R. Madhavir eddy was given the post of Governm ent WHIP in AP Assembly. Along with this, she was also given the status of cabinet.It is known that Madhavi Reddy was elected as MLA for the first time.Madhavi is a firebrand lady and is hogging the limelight by taking the feudal YSR Congress leaders by their horns. TDP leaders in the district are upset about giving her cabinet rank. They are more upset about Madhavi getting the opportunity than themselves not getting one.They feel insecure that she will overshadow them in the district if given these opportunities.50K Cr Investment Near Vizag, Foundation This MonthYSR Congress's reduction to just three seats in the Kadapa district is one of the major highlights of the recent election.Kadapa Assembly result in particular is stunning.Since 2004, TDP did not win a single election in Kadapa. Reddy and Minority Voting rallied with Congress/YSR Congress making it very difficult for TDP.Telugu Desam Party fielded Reddappagari Madhavi Reddy from the Kadapa Assembly. It is the first time a party fielded a woman for the Kadapa Assembly. Madhavi Reddy pulled off a sensational victory by winning over Deputy CM Amjad Basha with a whopping 18860 votes majority. Madhavi comes across as a very learned and intelligent woman. She is also a good speaker and has clarity of thought. Chandrababu should use her well to change the dynamics of the Kadapa district. Women will get to identify with her so much if she is given opportunities to express herself.The only way to break the YSR Congress is to empower women and attract Educated voters. Madhavi is the right candidate for that.Despite the resistance from local leaders, Naidu should give her opportunities.



